ఎల్బీ స్టేడియంలో బాలవికాస రజతోత్సవ సభకు హాజరైన ఆ సంస్థ కార్యకర్తలు.. కార్యక్రమంలో బాలవికాస సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్, డిప్యూటీసీఎం కడియం, మంత్రులు నాయిని, చందూలాల్, ఎమ్మెల్సీ సల్లా, సంస్థ వ్యవస్థాపకులు బాలథెరిసా, ఆంధ్రూజింగ్రస్ తదితరులు

సంఘటితశక్తితో అసాధ్యాలు సుసాధ్యం

- సంకల్పబలం ఫలితాలను ప్రజలకు తెలియజెప్పాలి
- సామాజిక సమస్యలు తొలగించేందుకు మహాత్ములు ఆవిర్భవిస్తారు
- 'బాలవికాస' రాష్ట్రానికే కాక దేశానికే గర్వకారణం
- సంస్థ రజతోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సంఘటితశక్తి అద్భుతమైన, అసాధారణమైన, మహోన్నతమైన ఫలితాలను ఇస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. సంఘటిత శక్తి విలువేమిటో ప్రజలకు తెలియజెప్పాలని సామాజిక సేవా సంస్థలను కోరారు. ప్రజలను సంఘటితం చేయడం ద్వారా లభించిన వినూత్న ఆవిష్కరణలు, వివిధ దేశాల్లో వచ్చిన ఫలితాలను సామాజిక సేవారంగంలో ఉన్నత ఫలితాలను సాధిస్తున్న బాలవికాస వంటి సంస్థలు ప్రజలకు విశదీకరించి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎల్బీస్టేడియంలో మంగళవారం జరిగిన బాలవికాస రజతోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి సంస్థ కార్యకలాపాలను ప్రశంసిస్తూ.. సంకల్పబలం, సంకల్పశుద్ధి ఉంటే ఎంతటి అసాధ్యమైన పనినైనా సాధించవచ్చునని అన్నారు. సమాజంలో ఇబ్బందులు ఏర్పడిన ప్రతీ సందర్భంలో మహానుభావులు ఆవిర్భవిస్తారని, ప్రజలతో మమేకమై వారి కష్టాలను తీర్చేందుకు తమ శక్తియుక్తులను ధారపోస్తారని పేర్కొన్నారు. బాలథెరిసా దంపతులు సామాజిక వికాసం కోసం కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా సంఘటితశక్తిద్వారా బంగ్లాదేశ్‌లో వచ్చిన విజయాలను ఉదహరించారు. ఆ దేశంలో 17వేల స్వయం సేవక సంఘాలు ఏర్పడటం, మహిళలు సాధికారికత, ఆర్థికస్వావలంబనను సాధించడాన్ని సీఎం కథనాత్మకంగా వివరించారు. బంగ్లాదేశ్‌లో నిస్సహాయులైన ఆరుగురు మహిళలకు ఒక సామాజికశాస్త్ర ప్రొఫెసర్ తక్కువవడ్డీతో వారికి డబ్బులు ఇవ్వడం, ఆరు నెలల తర్వాత వడ్డీతో సహా రూ.రెండేలు ఆ ఆరుగురు మహిళలకు రూ.ఆరువేల చొప్పున సమానంగా పంచి, తోపుడుబండ్లు కొనుక్కొని కూరగాయలు అమ్ముకొని జీవించాలని చెప్పడం, చక్రవడ్డీ వ్యాపారుల కబంధహస్తాలనుండి విముక్తుల్ని చేయడం, ఆ విధంగా బంగ్లాదేశ్ అంతటా స్వయం సేవకసంఘాలు విస్తరించడం తదితర అంశాలను సీఎం పూసగుచ్చినట్లు వివరించారు. బాలథెరిసా, ఆంధ్రూజింగ్రస్ దంపతులు 25 ఏండ్లుగా అవిశ్రాంతంగా సామాజిక సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. బాలవికాస సంస్థ రాష్ట్రానికే కాక దేశానికే గర్వకారణమైన సంస్థ అని, ఈ సంస్థ వ్యవస్థాపకులు బాలథెరిసా తెలంగాణ దిక్కు కావడం మరింత గర్వకారణమని పేర్కొన్నారు. విద్యావంతులైన యువకులు నిరాశ, నిస్పృహ, నిర్లిప్తతకు లోనుకావద్దని, నిరంతరం శ్రమించడం అలవర్చుకోవాలని, తద్వారా రాష్ట్రాభివృద్ధిలో ప్రధానభాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. బాలవికాస సంస్థకు కావాల్సిన సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, చేయూతను అందిస్తుందని భరోసా ఇచ్చారు. సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఏపి శాసనసభ సభాపతి కోడెల శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి స్వచ్ఛంద సంస్థలకు సాయం అందించాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ, ఏపీ, మహారాష్ట్రతోపాటు చాలా రాష్ట్రాల్లో బాలవికాస వ్యవస్థాపకురాలు బాలథెరిసా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శౌరిరెడ్డి, రాజమౌళి విశేష కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలవికాస సంస్థ కార్యకలాపాలను బాలథెరిసా వివరించారు. వితంతువులకు ఆర్థికంగా తొడ్పాటును అందించేందుకు ప్రత్యేకంగా కొర్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని, తాము నడుపుతున్న నీటిశుద్ధి వ్యవస్థకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, సేంద్రియ వ్యవసాయానికి సాయం అందించాలని ముఖ్యమంత్రి నికోరారు. సభకు హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి, గిరిజన పర్యాటకశాఖ మంత్రి అజ్మీరాచందూలాల్ హాజరయ్యారు.

బాలవికాస రజతోత్సవ సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు

మునిసిపల్ శాఖ బాధ్యతలు స్వీకరించిన మంత్రి కేటీఆర్‌ను కలుసుకున్న ఐటీ ప్రతినిధులు

ఐటీ పరిశ్రమకు అండగా ఉంటాం

- హైసియా ప్రతినిధులతో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఐటీ పరిశ్రమ అభివృద్ధి కోసం అన్నివిధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కే తారకరామారావు పునరుద్ఘాటించారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్ (హైసియా)ను స్థాపించి ఈ ఏడాదితో 25 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా హైసియా ప్రతినిధులు మంత్రి కేటీఆర్‌ను సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసి త్వరలో తాము చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ఐటీ పరిశ్రమ వృద్ధికి సంబంధించి పలు ప్రతిపాదనలు చేశారు. హైసియా వర్గాల ప్రతిపాదనలు సావధానంగా విన్న మంత్రి కేటీఆర్ ఐటీ పరిశ్రమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టు [illegible]

మున్సిపాలిటీల పురోగతిపై

మంత్రి కేటీఆర్ దృష్టి

- అధికారులతో నేడు సమీక్ష
- ఆర్థికవనరులు, అభివృద్ధి పనులపై చర్చించనున్న మంత్రి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టిన పంచాయతీరాజ్, ఐటీ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్రంలోని పురపాలక సంస్థల పురోగతిపై దృష్టి సారించనున్నారు. మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఆర్థిక వనరులు, ఇతర అంశాలపై ఆ శాఖ అధికారులతో బుధవారం హైదరాబాద్‌లోని బోట్స్‌క్లబ్‌లో సమీక్ష నిర్వహించనున్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేసి.. ఆర్థిక పరిపుష్టిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు విధానాలు అవలంబిస్తున్నది. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం లక్ష్యాలు, ఇందుకు మున్సిపల్ విభాగాలు చేపట్టిన చర్య జీహెచ్‌ఎంసీ, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, సిద్దిపేట, రామగుండం, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, అదిలాబాద్ కార్పొరేషన్/మున్సిపాలిటీలను అమృత్ పథకం అమలుకు ఎంపిక చేయడంతోపాటు నిధులను కేటాయించింది. వీటి ద్వారా తాగునీటి సౌకర్యం, ఇంటింటికి నల్లా కనెక్షన్, రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ చర్యల పురోగతిని సంబంధిత విభాగాల ద్వారా మంత్రి తెలుసుకోనున్నారు. ఆయా పేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా ప్రణాళికలు రూపొందించనున్నారు. ప్రధానంగా మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, ప్రకటన పన్ను, జనన మరణాల నమోదు, 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయం, స్వచ్ఛభారత్ అమలులో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, బీపీఎస్, ఎల్ఆర్ఎస్ అమలు హరితహారం పనుల దశను తెలుసుకోనున్నారు. క్యాబినెట్ సబ్‌కమిటీ ప్రతిపాదనల అమలు, 2016-17కు సంబంధించిన బడ్జెట్ రూపకల్పన, మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక గ్రూపుల బ్యాంకు లింకేజీలు, వీఎల్ఆర్, సోషల్ సెక్యూరిటీ వంటివి అమలు, 13, 14 ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనుల పురో

AIZZA COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
Approved by AICTE, Affiliated to JNTUH, Recognised by Govt. of TS
Mulkalla, Mancherial, Adilabad - 504 209
WANTED TEACHING FACULTY
Applications are invited for the post of PROFESSORS, ASSOCIATE PROFESSORS & ASST. PROFESSORS in the branches for Engineering Civil, CSE, EEE, Mining, Physics, Chemistry, Mathematics & English
Qualification : As per AICTE/JNTUH norms. Salary : As per AICTE scale.
Send your bio-data within 7 days to nisarmed83@gmail.com
aizzacet@yahoo.com - Tel : 08736 - 200500

MALLA REDDY ENGINEERING COLLEGE (AUTONOMOUS)
(An Autonomous institution approved by UGC and affiliated to JNTUH, Accredited by NAAC with 'A' Grade, Accredited by NBA of AICTE & Recipient of World Bank Assistance under TEQIP phase – II S.C.1.1)
MREC, Main Campus : Maisammaguda, Dhulapally, Kompally, Secunderabad-500100
Website: www.mrec.ac.in, Ph. 9348161125(M),8790000960(M),040-65864982
REQUIRED STAFF FOR
Professors/Associate Professors/Assistant Professors in:
CIVIL . EEE. MECH. ECE. CSE. MINING. ENGLISH. MATHS. PHYSICS. CHEMISTRY. MBA
Asst. Admin officer / Junior Accountant / Junior Asst. / DTP Operators.
Young and Dynamic Professor with PhD in the age group of 45 to 50 years in relevant fields of Engineering will be paid between Rs1.25 to Rs 1.5 Lakh. For exceptionally talented, higher salary will be offered. Professors and Senior Prof. can contact directly on 9348161125
How to Apply: Candidates can send their CV/Resume to Email ID : careers@mrec.ac.in OR submit their CV along with attested copies of Academic & Experience certificates with two recent passport size photographs on the above address within 10 days from the date of Publication of this advertisement.
Note: Short Listed candidate will be called for interview. Preference will be given to faculty who had experience in Autonomous / Deemed Universities/NIT's, with experience in curriculum design.

Scanned by CamScanner